జోరుగా రబీసాగు



లోకేశ్వరం శివారులో వరినాట్లు వేస్తున్న రైతులు

- మొదలైన వరినాట్లు
- చలికి నారు పెరగక రైతుల ఇక్కట్లు

6

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నిర్మల్
20
గురువారం 4 జనవరి 2018

బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 14.0



ఖానాపూర్ అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు నరికి వేసిన టేకు చెట్లు (ఫైల్)



జిల్లాలోని పల్లెల్లో రాత్రివేళ బెల్టు షాపుల వద్ద ఇలాంటి దృశ్యాలు సర్వసాధారణం..

8

- అక్రమ దందాలకు అడ్డాగా మారుతున్న జిల్లా.. రెచ్చిపోతున్న 'మాఫియా'
- అడ్డగోలుగా ఇసుకను తవ్వేస్తున్న అక్రమార్కులు.. రాత్రి వేళల్లో గుట్టుగా రవాణా
- ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత.. పలు వాహనాల్లో సరిహద్దు ప్రాంతాలకు తరలింపు
- పల్లెల్లో జోరుగా వెలుస్తున్న బెల్టు షాపులు.. ప్రతీ రోజు రూ. లక్షల్లో దందా
- 'మామూళ్ల' మత్తులో జోగుతున్న సంబంధిత శాఖాధికారులు
- అక్రమార్కులకు అడుగడుగునా 'రాజకీయ' అండ

పైసా వసూల్



ఎంతో ఘన చరిత్ర కలిగిన జిల్లా అక్రమ దందాలకు అడ్డగా మారుతోందా!? ఓ వైపు ఇసుక.. మరోవైపు అడ్డగోలుగా చెట్ల నరికివేత.. ఇంకోవైపు విచ్చలవిడిగా 'బెల్టు మాఫియా'.. జిల్లాపై పంజా విసురుతోందా!? నిన్నటివరకు అతీగతి లేని అక్రమార్కులు.. 'పైసా వసూళ్ల'తో రాత్రికి రాత్రే లక్షాధికారులుగా మారుతున్నారా!? అంటే ముమ్మాటికీ అవును.. అనే సమాధానం చెప్పాలి. సంబంధిత శాఖాధికారుల నిర్లక్ష్యం.. తెర వెనుక 'రాజకీయ' నేతల అండదండలతో జిల్లా అక్రమ దందాలకు అడ్డాగా మారుతోంది. కళ్ల ముందే నిర్భయంగా ఈ తంతు సాగుతున్నప్పటికీ... అడ్డుకట్ట వేయాల్సిన యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.

రాష్ట్ర అండర్ - 14 క్రికెట్ జట్టుకు
మహేశ్వర్ రెడ్డి తనయుడి ఎంపిక

- కేరళ రాష్ట్రంలో 7 నుంచి జరిగే పోటీలకు సృంజిత్‌రెడ్డి ప్రాతినిధ్యం
- నిర్మల్‌కు దక్కిన అరుదైన గౌరవం

7

యువరైతు ఆత్మహత్య



మృతిచెందిన మల్లయ్య

- అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

జిల్లాలోని ముథోల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సింగేటి మల్లయ్య(32) అనే యువరైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా విషాదం నింపింది.

3

హోరెత్తిన దళితుల ఆందోళనలు



తానూర్‌లో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న భారతీయ బౌద్ధ మహాసభ ప్రతినిధులు

- భైంసా ప్రధాన రోడ్డు మార్గంలో ర్యాలీ, రాస్తారోకో
- మహారాష్ట్ర సర్కార్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు
- ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేత

మహారాష్ట్రలోని పూణేలో సోమవారం భీమా - కోరెగావ్ యుద్ధం 200వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడి దళితులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ భైంసాలో బుధవారం ముథోల్ నియోజక వర్గ దళిత సంఘాలు నిర్వహించిన ఆందోళనలు హోరెత్తిపోయాయి. జిల్లాలోని తానూర్ మండల కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించిన నేతలు.. తర్వాత బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీగా బైఠాయించారు.

3

గాలికుంటు నివారణకు టీకాలు

▸▸ జిల్లాలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యుడు

నెన్నెల, జనవరి 3: ప్రస్తుత పరిస్థితుల్లో పశువులకు గాలికుంటు వ్యాధి (ఫూట్ అండ్ మౌత్ డిసీజ్) సోకుతున్నది. దీంతో గేదెలు, ఆవులు పాలు సరిగ్గా ఇవ్వడం లేదు. పనులు చేసే ఎడ్లు నీరసించిపోతున్నాయి. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా గొర్రెలు, మేకలూ మృత్యువాతపడి గొల్లకుర్మలు ఆర్థికంగా దెబ్బతింటున్నారు. కాగా, ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఈ వ్యాధిని అరికట్టవచ్చని పశువైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తరపున ఉచితంగా టీకాలు వేస్తున్నారు. ఇందుకోసం మంచిర్యాల జిల్లావ్యాప్తంగా జనవరి1 నుంచి పశువైద్యశిబిరాలు ప్రారంభించారు. ఇవి ఈ నెల 13 వరకు కొనసాగుతాయనీ, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

గాలి కుంటు వ్యాధి లక్షణాలు..

చీలిక గిట్టెలున్న పశువులకు సంక్రమించే వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ఒకటి.

▸▸ ఆఫ్తో వైరస్ వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒక పశువు నుంచి మరో దానికి అతి తక్కువ కాలంలో సంక్రమిస్తుంది. ఈ వ్యాధితో మరణాల శాతం తక్కువే అయిన ప్పటికీ పశువుల్లో ఉత్పాదక సామర్థ్యం తగ్గి పోతుంది. గాలికుంటు వ్యాధి యుక్త వయసు ఉన్న పశువులు, బలహీనంగా ఉండి వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే పశువుల్లో, దేశావాళీ పశువుల కంటే సంకర జాతి పశు వుల్లో ఎక్కువగా కనిపి స్తుంది.

▸▸ వ్యాధి సోకినప్పుడు పశువుల శరీర ఉష్ణోగ్రత 104 నుంచి 106 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది.

▸▸ నోటి ఇఫిథీలియం, పళ్ల చిగుళ్ల నాలుక లోపలి ప్రాంతాల్లో బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లో చితికి పోవడం వల్ల పశువులకు నొప్పి వస్తుంది. దీంతో పశువులు మేత ముట్టవు. నోటి నుంచి చొంగ కారుతుంది.

▸▸ గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి ఆ తర్వాత చితికి పోవడం వల్ల నొప్పితో పశువులు కుంటుతాయి.

▸▸ పొదుగుపై బొబ్బలు ఏర్పడి ఒక్కో సారి పొదుగుకు వాపు వస్తుంది.

▸▸ వ్యాధి సోకిన పశువు పాలను దూడలకు పడితే అవి చనిపోయే ప్రమాదముంది.. ఎడ్లు వ్యవసాయ పనులు చేయలేక నీరసించి పోతాయి. పాడి పశువుల్లో పాల దిగుబడి అకస్మాత్తుగా తగ్గిపోతుంది. చూడి పశువుల్లో గర్భస్రావాలు జరుగుతాయి.

▸▸ పశువుల్లో రక్తహీనత కనిపిస్తుంది.. శ్వాస కష్టంగా పీల్చుతూ, రొప్పుతూ, ఎండ వేడిమి తట్టుకోలేక నిరసిస్తాయి.

చికిత్స ఇలా..

▸▸ వ్యాధి సోకిన పశువులను మంద నుంచి వేరుచేసి సత్వరం చికిత్స చేయించాలి.

▸▸ పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో పుండ్లను శుభ్రం చేయాలి. అనంతరం నోటి పుండ్లకు బోరోగ్లిజరిన్, కాలి పుండ్లకు జింక్ ఆక్సైడ్, లోరాక్సిన్, హిమాక్స్‌లాంటి అయింట్ మెంట్లు పూయాలి. ఈగలు వాలకుండా వేప నూనె, నిమ్లింట్ లాంటి మందులను రాయాలి.

▸▸ 3 నుంచి 5 రోజుల పాటు అంటీబయాటిక్స్ మందులను వాడాల్సి ఉంటుంది.

వ్యాధి సోకకుండా..

▸▸ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు మొదటి సారి 3 నెలల వయసులోనే వేయించాలి. ఆ తర్వాత ఏటా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి.

▸▸ ఆంబోతులు, దున్నల వీర్యం ద్వారా వ్యాధి వ్యాపిస్తుంది. అందువల్ల వ్యాధిసోకిన వాటిని సుమారు 3 నెలల పాటు సంపర్కానికి వినియోగించకూడదు.

▸▸ పాలుతాగే దూడలకు వ్యాధి సోకకుండా ఉండేదుకు దూడలు కలుషితమైన పాలు తాగకుండా జాగ్రత్త పడాలి. మనుషులు సైతం ఆ పాలను మరగకాచాకే వినియోగించాలి.

▸▸ పశువుల కొట్టాలను క్రిమి సంహారక మందులతో కాకుండా సోడియం హైడ్రాక్సైడ్, 2 శాతం ఫార్మలిన్, 4 శాతం సోడియం కార్బోనేట్ వంటి మందులతో శుభ్రం చేయడం వల్ల వైరస్ నశిస్తుంది.

పశువులకు టీకాలు తప్పకుండా వేయించాలి..



గాలికుంటు వ్యాధిని ముందు జాగ్రత్తతో నివారించవచ్చు. ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకు పశు వులకు తప్పకుండా టీకాలు వేయించాలి. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. జిల్లాలో జనవరి 13 వరకు టీకాల కార్యక్ర మాలు కొనసాగుతుంది. మూడు నెలలు నిండిన పశువులన్నింటికీ తప్పనిసరిగా టీ కాలు వేయించాలి.

▸▸ **డాక్టర్ దిలీప్,**
పశువైద్యులు, నెన్నెల

యాసంగి వరికి 'జింకే' జీవం

జింకు లోపాన్ని నివారిస్తేనే అధిక దిగుబడులు

భైంసా జనవరి 3: పూర్వ ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని పంట భూముల్లో జింకు లోపం ఎక్కువగా కనిపిస్తున్నది. రైతులు సేంద్రియ ఎరువులకు బదులు రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడుతున్నందున నానాటికీ భూములు నిస్సారంగా మారుతున్నాయి. ముఖ్యంగా జింక్, బోరాన్, మెగ్నీషియం లాంటి సూక్ష్మ పోషకాల లోపం ఏర్పడుతున్నది. అందులోనూ వరిలో జింకు లోపం వల్ల దిగుబడి తగ్గుతుంది. అందువల్ల రైతులు జింకులోటును పూడ్చుకోవాల్సిన అవసరముందని నిర్మల్ జిల్లా వ్యవసాయాధికారి అమరేష్ కుమార్ చెబుతున్నారు. ఇందుకోసం ఆయన అందిస్తున్న సూచనలు, సలహాలు యథాతథంగా..

▸▸ మురుగునీరు బయటకు వెళ్లే పరిస్థితి లేనప్పుడు, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు జింకు లోపం బయటపడుతుంది.

▸▸ నేలలో జింక్ లోపం ఉంటే వేసిన ఎరువులు పనిచేయక వృథా అవుతాయి. పంట పెరుగుదల సరిగ్గా ఉండదు. దిగుబడులు తగ్గిపోతాయి. వరి పిలకలు తక్కువగా, ఆలస్యంగా వస్తాయి. లేత ఆకుల ఈనెల మధ్యభాగం పసుపు రంగులోకి మారిపోతుంది. పైరు కృషించి, గిడసబారి కనిపిస్తుంది.

▸▸ వరిలో జింకు లోపానికి ప్రధాన కారణం సేంద్రియ ఎరువులను వినియోగించకపోవడమే! అందువల్ల ప్రతి రైతూ వరి సాగుకు ముందు పెసర, అలసంద, జీలుగ లాంటి పచ్చిరొట్ట పైర్లను సాగుచేసి నేలలో కలియదున్నాలి.

▸▸ జింకు లోపం నివారణకు వర్మీకంపోస్టు, పశువుల పేడ, ఇతరత్రా సేంద్రియ ఎరువులను పంటలకు అందించాలి. వీలు కానప్పుడు వరి నాటే ముందు ఎకరాకు 20 కిలోల వంతున జింక్ సల్ఫేట్‌ను చల్లుకోవాలి.



జింక్ సల్ఫేట్ బస్తాలు

ఎట్టిపరిస్థితుల్లోనూ జింక్ సల్ఫేట్‌ను, భాస్వరపు ఎరువులతో కలిపి వేయరాదు. జింక్ సల్ఫేట్ వేయడానికి ముందు, తర్వాత రసాయన ఎరువులు వేసేందుకు కనీసం నాలుగురోజుల వ్యత్యాసం ఉండేలా చూసుకోవాలి.

▸▸ వరి నాటకముందు వేయలేకపోతే పైరు పై జింక్ సల్ఫేట్‌ను పిచికారీ చేయవచ్చు. నాటు పూర్తయిన 20 రోజులకు ఒకసారి, వారం వ్యవధిలో మరోసారి ఎకరానికి 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పదిహేను రోజుల వ్యవధిలో మరో దఫా పిచికారీ చేయాలి.

యాసంగి సాగులో రైతన్న బిజీ

మంచిర్యాల జిల్లాలో ఊపందుకున్న నాట్లు

దండేపల్లి, జనవరి 3: యాసంగి సాగులో రైతన్నలు బిజీగా మారిపోయారు. మంచిర్యాల జిల్లాలో బోర్లు, బావుల కింద వరినాట్లు ముమ్మరం చేశారు. వారం రోజులుగా ఎక్కడ చూసినా తెల్లారింది మొదలు చీకటి పడేదాకా పొలాల్లోనే దున్నుతూ, రొప్పుతూ, ఇతరత్రా పనులు చేస్తూ కనిపిస్తున్నారు. వరినాట్లతో వ్యవసాయ కూలీలకు చేతి నిండా పని దొరికింది. ఖరీఫ్‌లో వరికి దోమపోటు కారణంగా నష్టపోయిన అన్నదాతలు, యాసంగిలోనైనా గట్టెక్కుతామనే ఆశలో ఉన్నారు. దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పనుల్లో నిమగ్నమైన రైతుల దృశ్యమాలికే ఇది.



చింతపల్లి శివారులో ట్రాక్టర్‌తో పొలం సిద్ధం చేస్తున్న రైతు



తానిమడుగులో జంబు కొడుతున్న రైతు



రెబ్బనపల్లి శివారులో నాటు వేస్తున్న మహిళలు

భైంసాలో దళితుల ఆందోళన

» మహారాష్ట్ర సర్కారుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు » రోడ్డుపై ర్యాలీ, రాస్తారోకో » ఆర్డీవోకు వినతి

భైంసా, జనవరి 3: మహారాష్ట్రంలోని పుణేలో సోమవారం భీమా - కోరెగావ్ యుద్ధం 200వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడి దళితులపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ భైంసాలో బుధవారం ముథోల్ నియోజకవర్గ దళిత సంఘాలు ఆందోళనలు నిర్వహించారు. ఉదయం బస్టాండ్ ఎదుట అంబేడ్కర్ యువజన సంఘాలు, మాల మాహానాడు శ్రేణులు, సంత్ సైనిక్ దళ్, రిపబ్లికన్ స్టూడెంట్ యూనియన్ శ్రేణులు భేటి అయి దళితులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం వారందరూ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మహారాష్ట్ర సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రాజుకు వినతి పత్రాన్ని అంద చేశారు. బస్టాండ్ ఎదుటి ప్రధాన రోడ్డుపై రాస్తా రోకో చేపట్టారు. దీంతో వాహనాలకు స్తంభించా యి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయా దళిత సంఘాల ప్రతినిధులు మా ట్లాడుతూ.. మహారాష్ట్ర సర్కార్ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలతోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆందోళనల్లో భాగంగా దిష్టిబొమ్మను తయారు చేస్తున్న మాల మహానాడు జిల్లా ప్రతినిధి భీంరావ్ డొంగ్రేతో పాటు మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను అదుపులోనున్న వారిని వదిలిపెట్టాలని డిమాండ్ చేస్తూ పోలీసు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆందోళనకారులను సముదాయించి శాంతపరచేందుకు భైంసా డీఎస్పీ అందే రాములు, భైంసా టౌన్ ఎస్ఐలు నజీర్ అహ్మద్, పున్నంచందర్‌లు విఫలయత్నం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారాటాన్ని గుర్తించిన పోలీసు అధికారులు అదుపులో నున్న ఆందోళనకారులను విడిచిపెట్టడంతో సమస్య సద్దుమణిగింది.



రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

క్రైం వార్తలు

అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య

ముథోల్, జనవరి 3: నిర్మల్ జిల్లా ముథోల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సింగేటి మల్లయ్య(32) అనే యువరైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ముథోల్ పోలీసులు తెలిపారు. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మల్లయ్య తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో పంటల సాగు కోసం నాలుగు బోర్లను వేయించాడు. దురదృష్టవశాత్తు వేసిన బోర్లు ఫెయిల్ అవడంతో పాటు గత రెండేళ్ల నుంచి ఆశించిన స్థాయిలో పంటలు దిగుబడి రాలేదు. దీంతో ప్రైవేటు అప్పులు సుమారు 3లక్షల వరకు ఉన్నాయి. మల్లయ్య మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది గత సంవత్సరం డిసెంబర్ 31న పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కంది కుప్ప దగ్ధం : రూ.50 వేల నష్టం

ఇంద్రవెల్లి, జనవరి 3 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని అంజి గ్రామానికి చెందిన రైతు చందులే పండిత్‌కు చెందిన కంది కుప్ప దగ్ధమైంది. రైతు పండిత్ తెలిపిన వివరాల ప్రకారం.. తన చేనులో కంది కోసి కుప్ప పోశారని.. బుధవారం తెల్లవారుజామున వెళ్లి చూడగా పూర్తి కాలిపోయి ఉందని వాపోయాడు. ఈ కంది విలువ రూ.50వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు తహసీల్దార్‌కు, ఎస్సైకి సమాచారం ఇచ్చి, తనకు నష్ట పరిహారం ఇప్పించాలని బాధిత రైతు కోరారు.



ఇంద్రవెల్లి మండలంలో దగ్ధమైన కంది పంట

ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

నర్సాపూర్ (జి) , జనవరి 3 : నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని ఆర్లి గ్రామం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఆర్లి గ్రామం వద్ద ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో మాటు వేసి పట్టుకున్నామన్నారు. ఈ దాడిలో సిబ్బంది మహిపాల్, రామారావు పాల్గొన్నారు.

మామడ , జనవరి 3 : నిర్మల్ జిల్లా మామడ మండలంలోని ఆదర్శ నగర్ గ్రామం నుంచి బుధవారం అక్రమంగా ఎటువంటి అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్‌ను మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ ప్రవళిక పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి

ఖానాపూర్ రూరల్ , జనవరి 3 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని భాధన్‌కుర్తి గ్రామ శివారులో విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి చెందింది. మరిశెట్టి రాజన్నకు చెందిన ఎద్దు వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలింది.



మృతి చెందిన ఎద్దు

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.30,750
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,250
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ ఆదిలాబాద్, నిర్మల్



ఆదిలాబాద్

గణేష్	10(టెన్)
మహేశ్వరీ	ఎంసీఏ
నటరాజ్(70ఎంఎం)	ఆక్సిజన్
నటరాజ్ డిలక్స్ (35 ఎంఎం)	సప్తగిరి ఎల్ఎల్‌బీ

నిర్మల్

తిరుమల	హలో
వెంకటేశ్	టైగర్ రిటర్న్స్
నారాయణ	ఎంసీఏ

అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పరీక్షలు

నర్సాపూర్ (జి), జనవరి 3 : మండల కేంద్రంలోని 3,4 అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థులకు డాక్టర్ నాగేశ్వర్‌రావు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొంత మంది విద్యార్థులకు రక్తం తక్కువగా, మరికొందరికి ఫిడ్స్ సమస్యలున్నాయన్నారు. వీరిని వెంటనే వైద్యం కోసం రిఫర్ చేశామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు జైపాల్, ఏఎన్‌యం అనిత, అంగనావాడీ టీచర్లు గంగవ్వ, అరుణలు పాల్గొన్నారు.

పింఛన్ కోసం పడి గాపులు



పోస్టాఫీసు ఎదుట ఆందోళన పడిగాపులు కాస్తున్న దృశ్యం

నర్సాపూర్ (జి), జనవరి 3 : మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ఆసరా పింఛన్‌లను పోస్టాఫీసు ద్వారా అందిస్తున్నారు. పనులు వదులుకొని మండల కేంద్రంతో పాటు లోకేశ్వరం మండలంలోని రాజురా, మన్మద్, పంచగూడి, గడ్‌చాంద, పిప్రి, రాయాపూర్ కాండ్లి, నందన్, కుస్లీ, అంజని తండా, తురాటి గ్రామాలకు పోస్టాపీసు సేవలు అందుతున్నాయి. ఉపాధి హామీ కూలీ డబ్బులు, వితంతు పింఛన్‌లు, వృద్ధాప్య పింఛన్‌లు, ఒంటరి మహిళ ఇలా వివిధ రకాల పింఛన్‌లు అందిస్తోంది. మండలంలోని గ్రామాలకు చెందిన వృద్ధులు, బీడీ కార్మికులు, వితంతులు, వికలాంగులు బుధవారం నర్సాపూర్ పోస్టాపీసు ఎదుట పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం నుంచి కరెంటు కోతలు విధించడంతో జనవరి నెలలో కేవలం 15 మందికే పింఛన్‌లు అందజేశారు. సుమారు రూ. 18 లక్షల ఆసరా పింఛన్‌లు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు అందించాలి. రెండు నెలలు పింఛన్‌లు తీసుకోనట్లయితే అది ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. పింఛన్‌దారులు కారణాలు తెలిపి మళ్లీ ఎంపీడీవోకు దరఖాస్తు చేసుకుంటే మళ్లీ తమ ఖాతాల్లోకి డబ్బులు జమవుతాయి. మంగళవారం నుంచి బుధవారం ఉదయం నుంచి కరెంటు లేకపోవడంతో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. ఉదయం 7 గంటలకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం గంటల పాటు వేచి చూసి చివరకు నిరాశతో వెనుదిరిగారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని పింఛన్ డబ్బులను సకాలంలో అందించాలని మండల వాసులు కోరుతున్నారు.

వార్తలు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్


చెత్తను తొలగిస్తున్న వలంటీర్లు

దిలావర్‌పూర్, జనవరి 3 : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ఆవరణలో చెత్త చెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి శ్రీ విద్య వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

నిర్మల్‌కల్చరల్, జనవరి 3 : న్యూ పోచంపాడ్ గ్రామంలో బుధవారం ఎస్టీయు సభ్యత్వం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ సంఘం పట్ల ఆకర్షితులై పలువురు ఎస్టీయులో చేరుతున్నారని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వర్, భూమన్న యాదవ్, షకీల్, తదితరులున్నారు.

నిర్మల్ ఇరిగేషన్ ఎస్ఈకి పదోన్నతి

నిర్మల్‌కల్చరల్, జనవరి 3 : నిర్మల్ జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈగా పని చేసిన టి. శ్రీనివాస్‌కు పదోన్నతి లభించింది. సెంట్రల్ డివిజన్ ఆర్గనైజేషన్‌లో ఆయన సీఈగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. టీఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

హెచ్ఐఈ టెస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్‌టౌన్, జనవరి 3 : హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ఐఈ) ఆధ్వర్యంలో నిర్వహించే అర్హత పరీక్ష కు మైనార్టీ వర్గాల 10వ తరగతి చదువుకున్న తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్మల్ డివిజనల్ ఇన్‌చార్జ్ ఇసాక్ ఆలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెస్ట్‌కు బాలురు మాత్రమే అర్హులని , దీని కోసం ఎలాంటి పరీక్ష రుసుం ఉండదన్నారు.

పునశ్చరణతో జ్ఞాపకశక్తి

నిర్మల్‌కల్చరల్, జనవరి 3 : విద్యార్థులు చదివిన విషయాన్ని పునశ్చరణ చేస్తే జ్ఞాపక శక్తి పెంపొందుతుందని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ శేఖర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యా వికాస సంస్థ కడ్తాల్ హైస్కూల్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పరీక్షల్లో విజయం సాధించేందుకు తగిన చిట్కాలు తెలిపారు. నేరేళ్ళ హన్మంతు, రవి కుమార్ రెడ్డి, మధు, తదితరులున్నారు.

‘సావిత్రీబాయి సేవలు చిరస్మరణీయం’

నిర్మల్‌కల్చరల్, జనవరి 3 : మహిళల అభ్యున్నతికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. సాయన్న అన్నారు. బుధవారం ఆశ్రమ పాఠశాలలో పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. మహిళల కోసం పాఠశాల స్థాపించిన మొదటి మహిళ అని కొనియాడారు. డీఈవో ముఖ్రశ్రీ అతిధిగా పాల్గొని సావిత్రీబాయి సేవలను కొనియాడారు. సెక్టోరియల్ అధికారులు పద్మ, సలోమి కరుణతో పాటు డాక్టర్ స్వర్ణారెడ్డి , శైలజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సరస్వతీ, అశోక్ తదితరులున్నారు. డీఈవోను ఈ సందర్భంగా సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న సాయన్న



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్,జనవరి 3 : భారత దేశ తొలి మహిళ సంఘం సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. భారత దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రీబాయి పూలే స్త్రీ విద్యాభివృద్ధికి, స్త్రీల విముక్తి కోసం పోరాడిన ఉద్యమకారిని అని కళాశాల ప్రిన్సిపాల్ అలెగ్జాండర్ అన్నారు. 1852లో మహిళ సేవ మండల్ పేరిట మమిళ సంఘాన్ని స్థాపించి వితంతువుల పట్ల వివక్ష , అక్రమ సంతానం పేరిటా శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి అని పేర్కొన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని భారత ప్రభుత్వం జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీ విద్య, అద్యాపకులు తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక దృష్టి


డాక్టర్ దేవేందర్ నాయక్, వైద్యాధికారి , నర్సాపూర్

ఆంధ్రజ్యోతి: వ్యాధుల నియంత్రణపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

వైద్యాధికారి: ప్రస్తుతం దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాం. క్యాన్సర్, బీపీ, షుగర్, గుండెనొప్పి వంటి వ్యాధులపై ఏఎన్ఎం, ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సాధారణ ప్రసావాలను ప్రోత్సాహిస్తున్నారా..?

వైద్యాధికారి: ప్రభుత్వం అమలు చేస్తున్న కేసీఆర్ కిట్ వల్ల సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగింది. ఈ నెలలో 14 ప్రసవాలు జరిగాయి.

ఆంధ్రజ్యోతి: అత్యవసర మందులు అందుబాటులో ఉంచారా...?

వైద్యాధికారి: పీహెచ్‌సీలో రోగులకు మందులు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర సమయాల్లో మందులు రోగులకు ఇచ్చి మందస్తు సలహలు అందిస్తున్నాం.

-నర్సాపూర్ (జి)

మురుగుకాల్వలు,రోడ్లు శుభ్రం

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

సారంగాపూర్ , జనవరి 3 : మండలంలోని ఆలూర్, దని గ్రామాల్లో పకడేసిన పారిశుధ్యం అనే శీర్షికన గత పది రోజుల క్రితం ‘ఆంధ్రజ్యోతి’ దిన పత్రికలో ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించి బుధవారం మురుగు కాలువలను , రోడ్లను శుభ్రం చేశారు. గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ పారిశుధ్యాన్ని పరిశీలించి వెంటనే శుభ్రం చేయించారు. ‘ఆంధ్రజ్యోతి’ దినపత్రికలో ప్రచురితం చేయడంపై గ్రామస్థులు ‘ఆంధ్రజ్యోతి’ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

‘ప్రతీ ఇంట్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలి’


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సారంగాపూర్, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంట్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ. 12వేలను అందిస్తుందన్నారు. మరుగుదొడ్లను నిర్మించుకోకపోతే ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలకు అనర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ రాజ్ మహ్మద్, జడ్పీటీసీ సునిత మారుతి, తహసీల్దార్ శ్యాంసుందర్, ఏపీవో రామకృష్ణ తదితరులున్నారు.

బీజేపీ నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్‌టౌన్, జనవరి 3 : భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి బీజేపీ పార్టీ రాష్ట్ర ఆదేశాలనుసారంగా బుధవారం పార్టీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మల్లికార్జున్ రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా పడాల రాజశేఖర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం వారికి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో పార్టీని పటిష్టం చేసేందుకు వీలుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, కొరిపల్లి శ్రావణ్ రెడ్డి, నాయుడి మురళీ, శ్రీనివాస్ , రాజేందర్ తదితరులున్నారు.

మిషన్ భగీరథ అంతర్గత పైప్‌లైన్ నిర్మాణ పనులు ప్రారంభం

లక్ష్మణచాంద, జనవరి 3 : మండల వాసులకు శుద్ధజలం అందించే మిషన్ భగీరథ పనులను బుధవారం జడ్పీటీసీ,ఎంపీడీవో, అధికారులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి ఈ నీటిని కనెక్షన్ ఇవ్వడం కోసం ఉద్దేశించిన అంతర్గత పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ నిర్మాణం పూర్తయితే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతీ ఇంటికి శుద్ధజలం అందుతుందన్నారు. జడ్పీటీసీ పద్మ, ఎంపీడీవో శకుంతల, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ దివ్య, సర్పంచ్ నారాయణ, తదితరులున్నారు.

వార్తలు

నేటి ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్షకు ఎల్. రమణ రాక

ఖానాపూర్ , జనవరి 3 : నిర్మల్‌లో గల్ఫ్ అవగాహన వేదిక ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్షకు టీడీపీ అధ్యక్షుడు ఎల్ రమణ హాజరవుతున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు లోలం శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ పాలసీ సాధిస్తే గల్ఫ్ కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్ఆర్ఐ పాలసీ సాధించే వరకు తెలుగుదేశం పార్టీ సైతం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఆయన గల్ఫ్ కార్మికులకు భరోసా కల్పించారు.

'నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయండి'

లక్ష్మణచాంద: వందశాతం బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల పథకంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఈజీఎస్ ఏపీడీ కొండ్ర నర్సయ్య ఆదేశించారు. మండల కేంద్రంలో స్థానిక ఈజీఎస్ కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న పలు పనులకు సంబంధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఓడిఎఫ్ పూర్తి చేసే విధంగా అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపీ సీసీలు ఉన్నారు.

ఎస్ఐ మహేందర్ రెడ్డికి సన్మానం

లక్ష్మణచాంద, జనవరి 3 : మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పింగలి మహేందర్‌రెడ్డిని స్థానిక పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఇంటలిజెన్స్ విభాగంలో సీఐగా పదోన్నతులు పొందిన ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సాజిద్, కానిస్టేబుల్స్ అబీబ్, శ్రీనివాస్ గౌడ్, నరేష్, సురేష్, రాజేశ్వర్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



పాఠశాలను పరిశీలిస్తున్న బృందం

పెంబి : జనవరి 3 : ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలకు ప్యానల్ తనిఖీ చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ప్యానల్ టీం మండలంలోని కోసగట్టు , పెంబి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. తనిఖీ బృందం ఉదయం పాఠశాలకు చేరుకొని ప్రతి విషయం అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. ప్యానల్ టీం సభ్యులు రమేష్, రాజశేఖర్, విఠల్, మనోహర్‌రావు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు టీకాజీ, తదితరులు ఉన్నారు.

పారిశుధ్య లోపం.. ప్రజలకు శాపం



రోడ్లపై పారుతున్న మురుగు నీరు ఇలా..

మామడ, జనవరి 3 : గ్రామాల్లో స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా పరిశుభ్రత పాటించాలని ఓ పక్క కేంద్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొన్ని గ్రామాల్లో మాత్రం ఆ పరిస్థితులు మారడం లేదు. ఇందుకు నిదర్శనం మామడ మండలంలోని వాస్తాపూర్ గ్రామ పంచాయతీ దుస్థితి. గ్రామంలో పలు వీధుల గుండా చూసిన ఏ ఒక్క డ్రైనేజీ నిర్మాణాలు కనిపించవు. రోడ్లపైనే మురుగు నీరు పారుతోంది. దీంతో గ్రామ ప్రజలు ఈ రోడ్ల గుండా వెళ్లడానికి తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ విషయమై ఎన్నో సార్లు పాలకులు, అధికారులకు విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదు. గతంలో ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ కింద సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీలు, సీసీ రోడ్లను నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మురుగుకాలువలను నిర్మించాలి..



గ్రామంలో పారిశుధ్య లోపంతో రోగాల బారిన పడుతున్నాం. పారిశుధ్యంపై అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. పాలకులు మారిన మా ఊరి పరిస్థితులు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాలువలు నిర్మించాలి.

- చాకటి భీంరావు, గ్రామస్థుడు

ఇంటర్వ్యూ

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



విజయ్ కుమార్,
ఎంఈవో, మామడ

ఆంధ్రజ్యోతి: పదిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈవో: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఉదయం 8గంటల నుంచి 9.30 గంట వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ఏలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎంఈవో: ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు వసతిని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విధి నిర్వహణలో సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంఈవో: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా.?

ఎంఈవో:: ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రతీ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలిస్తున్నాం.

-మామాడ

'సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి'

లక్ష్మణచాంద, జనవరి 03 : సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరముందని ఎస్వీజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్వీజీ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశంలో 1848 మొదటి పాఠశాల ఏర్పాటు చేసి బాలికలు, ఇతర అణగారిక వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మానవతవాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీమ్‌సేఫ్ మండలాధ్యక్షుడు పడిగెల గంగాధర్, కార్యదర్శి రాజేందర్, అధ్యాపకులు శ్రీనివాస్, కరుణాసాగర్, రాజేశ్వర్, అధ్యాపకులు తదితరులున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జనవరి 3 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ సత్యనారాయణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శంకర్, రాజ గంగన్న ఉన్నారు.



లక్ష్మణచాందలో సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కడెంలో..

కడెం, జనవరి 3 : మండల కేంద్రమైన తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బుధవారం సీఎంఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇందూర్ నేత మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల కోసం మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా నిమ్న వర్గాల అభ్యున్నతికి పాటు పడిందన్నారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, రమేష్, రాములు, అంజయ్య, ప్రవీణ్, సత్యం, రాజేష్ నాయక్ ఉన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న నాయకులు

తర్లపాడ్‌లో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఖానాపూర్‌రూరల్, జనవరి 3 : ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాలిక్ పాల్గొని మాట్లాడు తూ వారం రోజులుగా విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోష్‌రెడ్డి, లెక్చరర్లు సరి తారాణి, బాపు, ప్రశాంత్, శ్యాం,ఉన్నారు.

'25 నుంచి 30 రోజులలోపు వరి నాట్లు వేసుకోవాలి'

లక్ష్మణచాంద: మొలకలు పోసిన తరువాత పెరిగినటువంటి 25 నుంచి 30 పెరుగుదుల కలిగిన నారుతో నాట్లు వేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఉమా మహేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని వరి నారు వేస్తున్న పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అలాగే ఎరువులను కూడా అధికంగా వాడకుండా తగిన మోతాదులో వాడుకోవాలని తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఖానాపూర్, జనవరి 3 : మండల కేంద్రంలోని విద్యానగర్‌లో గల ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ నివాసంలో బుధవారం పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్, టీజీవో అధ్యక్షుడు శ్యాం నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'ప్రతీ ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

మామడ,జనవరి 03 : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని పీడీ ముత్తయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం పనులు త్వరగా ప్రారంభించి పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రతీ ఒక్కరికి పని కల్పించే విధంగా చూడాలన్నారు. ఐహెచ్‌హెచ్ఎల్‌లో భాగంగా వందశాతం మరుగుదొడ్లను పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఏపీడీ నర్సయ్య, ఎంపీడీవో లింబాద్రి, ఏపీవో జయదేవ్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

భైంసా

ఘనంగా అధ్యయనోత్సవాలు

భైంసా, జనవరి 3: పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా రెండు రోజులుగా అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నమ్మల్‌వార్ పరమ పద ఉత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలకు పట్టణ పరిధిలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.



జోరుగా రబీసాగు పనులు

» మొదలైన వరి నాట్లు » అంతంత మాత్రంగానే ఆరుతడి పంటలు » చలికి నారు పెరగక ఇబ్బంది



ఆంధ్రజ్యోతి పరిశీలన

లోకేశ్వరం శివారులో గొర్రుతో పొలం దున్నుతున్న రైతులు

లోకేశ్వరం, జనవరి 3 : యాసంగి సాగులో రైతులు బిజీగా కనిపిస్తున్నారు. వరి నార్లు పోసుకున్న రైతులు దుక్కులు దున్నుకోవడం వడ్లు పెట్టుకోవడంలో నిమగ్నమయ్యారు. ముందుగా నార్లు పోసుకున్న రైతులు వరినాట్లు వేయడం మొదలు పెట్టారు. మండలంలో వరి నాట్లు వేయడం కనిపిస్తుంది. చలికి వరి నార్లు పెరగగక చనిపోతుండడంతో రైతులు నారును కాపాడుకునేందుకు పడరానిపాట్లు పడుతున్నారు. గత వర్షాకాలంలో అకాల వర్షాలు వరికి తెగుళ్లతో రైతులకు అంతంగా మాత్రంగానే పంట దిగుబడి రావడంతో రైతులు పెట్టుబడి కూడా దక్కక అప్పుల పాలయ్యారు. కనీసం ఈ యాసంగి పంటలైనా బాగా పండుతుందన్న గంపెడాశతో రైతులు వరి పంటనే వేసుకుంటున్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇస్తుండడంతో రైతులు ఆరుతడి పంటల వైపు పెద్దగా దృష్టిసారించకుండా వరి పంట వైసు మొగ్గుచూపుతున్నారు. యేడాది వానలు అంతంత మాత్రంగానే ఉండడంతో చెరువులు, కుంటల్లోకి పెద్దగా నీరు రాలేదు. అయినా వరి పంటవైపే రైతులు ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయాధికారులు రైతులను ఆరుతడి పంటల వైపు దృష్టి సారించేలా అవగాహన కల్పిండచంలో విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నారు.

● **మొదలైన వరి నాట్లు**

మండలంలో వరి నాట్లు మొదలయ్యాయి. ముందుగా నారు పోసుకున్న రైతులు నాట్లు వేసుకుంటున్నారు. గ్రామాల్లో రైతులు బిజీ బీజీగా ఉన్నారు. మండలంలో. 1850ఎకరాలకు పైగా వరి నాట్లు యాసంగిలో మండలంలో 1850 ఎకరాలకు పైగా వరి నాట్లు వేస్తారని వ్యవసాయాధికారుల అంచనా అంతకంటే ఎక్కువగా వరిపంట వేస్తున్నట్లు కనిపిస్తుంది. 24 గంటల కరెంటు వ్యవసాయ రంగానికి ఇస్తుండడంతో రైతులు నీరు వచ్చిన కాడికి వరి పంటనే సాగు చేస్తున్నారు.

చలికి నారు పెరగట్లే..



చలిబాగా పెడుతుండడంతో వరి నారు పెరగడంలేదు. దున్నడం, వడ్లు పెట్టుకోవడం పూర్తయినవి నార్లు పెరగకనే నాట్లు వేయడం ఆలస్యమవుతుంది. నార్లు పెరిగి నోళ్ల నాట్లు వేసుకుంటుంద్రు. చలికి ఏం మందులు కొట్టినా లాభం లేదు. చలి జోరుగా పెడుతుండడంతో నారు పెరగక పోసుకున్న నారు ఎర్రబడి చనిపోతుంది. (మధు, రైతు లోకేశ్వరం)

ఆరుతడి పంటలే వేసుకోవాలి



రైతులు ఆరుతడి పంటలు వేసుకుంటేనే ఫలితం ఉంటుంది. భూగర్భ జలాలు అంతంగా మాత్రంగానే ఉన్నాయి. మధ్యలోనే బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోతాయని రైతులకు సూచిస్తున్నాం. మండలంలో 1850 ఎకరాల వరకు వరి పంట 2000ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేస్తారని అంచనా. (గణేష్, ఏవో, లోకేశ్వరం)

స్త్రీ జనోద్ధరణకు సావిత్రీబాయి పూలే అనిర్వచనీయమైన సేవలు

» తెలంగాణ తెలుగు కళా నిలయం ప్రధాన కార్యదర్శి జాదవ్ పుండలీక్ రావ్ పాటిల్

భైంసా, జనవరి 3: ఆదర్శవంతమైన తీరుతో, మార్గదర్శకమైన వ్యవహారంతో సావిత్రీబాయి పూలే స్త్రీ జనోద్ధరణకు అనిర్వచనీయమైన సేవలు అందించారని తెలంగాణ తెలుగు కళా నిలయం ప్రధాన కార్యదర్శి జాదవ్ పుండలీక్‌రావ్ పాటిల్ కొనియాడారు. బుధవారం పట్టణంలోని జేఆర్‌ఎం హైస్కూల్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి బాలిక సంరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే 186వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. బ్రిటీష్‌వారి పరిపాలన కాలంలో అప్పటి దేశ ప్రజల స్థితిగతులను మెరుగుపరచేందుకు గాను ఉద్యమాలు చేపట్టిన మహనీయురాలు అని పేర్కొన్నారు. టీఎన్‌జీవో భవన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.ప్రకాష్, ముథోల్ అసెంబ్లీ కన్వీనర్ చెరుకుల రాజ్యం, దళిత సంఘాల ప్రతినిధులు యశ్వంత్ బన్సోడే, శంకర్ చంద్రే,గిరిధర్ జంగ్మే, మానిక్ దగ్డే తదితరులు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లోకేశ్వరం : మండలంలోని రాజురాలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం, ప్రాథమిక పాఠశాలలో పూలే సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, లావణ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సురేష్, రాజు, నవీన్, మధు, రాకేష్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

కుభీర్ : మండల కేంద్రంలోని తపస్వీ డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ బాజన్నొల్ల దత్తాత్రి సావిత్రిబాయి పూలే కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దత్తాత్రి, సందీ ప్, రాజెందర్, రాకేష్, లక్ష్మణ్, రాములు, విక్రం, షరీఫొద్దీన్, సుభాష్, విద్యార్థులు తదితరులున్నారు.

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌లోని రబీంద్ర, అక్షర మాడల్ స్కూల్‌లతో పాటు ఆయా పాఠశాలల్లో బుధవారం సావిత్రీబాయి పులే జయంతిని ఘనంగా జరుపకున్నారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పులే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయినాథ్, సుభాష్, రాజేందర్, డైరెక్టర్ పోతన్నయాదవ్, భీంరావ్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: సావిత్రీబాయి పులేను ఆదర్శంగా తీసుకోవాలని కుంటాల మండలం దౌనెల్లి పంచాయతీ పరిధిలో గల గమాపూర్ తాండా ప్రధానోపాధ్యాయులు గంగాదాస్ అన్నారు. బుధవారం ఆమె యొక్క 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె ఆశయ సాధన కొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు సేవలందించిన ఆమెను స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు. అంతేగాకుండా కల్లూర్ కస్తూర్బా పాఠశాలతో పాటు పెంచ్‌కల్‌పాడ్ పాఠశాలలో కూడా ఆమె జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎల్లన్న, సవితారాణి, జడ్పీటీసీ రాథోడ్ విమల, ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ..

సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయండి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా, జనవరి 3 : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలును ఎలాంటి అలసత్వాలకు తావులేకుండా వేగవంతం చేయాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సూచించారు. బుధవారం భైంసాలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ముథోల్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజానిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. అర్హులైన వారందరికీ పారదర్శకరమైన రీతిలో సంక్షేమ పథకాల ఫలాలను అందించేందుకు గాను రెవెన్యూ అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సమీక్ష సమావేశంలో భైంసా ఆర్డీవో రాజుతో పాటు ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లోనే పింఛన్‌లు పంపిణీ చేయాలి

ముథోల్ జనవరి 3: గ్రామాలలోనే పింఛన్‌దారులకు డబ్బులు అందివ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. మండల కేంద్రమైన ముథోల్ లోని పోస్టాపీసు కార్యాలయంలో పింఛన్‌దారులతో మాట్లాడారు. కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వెంటనే అన్నిరకాల సౌకర్యాలను కల్పించాలని పోస్టల్ అధికారులతో మాట్లాడారు. పింఛన్ డబ్బులు గ్రామాలలోనే పంపిణీ చేయక ఆయా గ్రామాల ప్రజలను ముథోల్‌కు రప్పించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలా కాకుండా ఆయా గ్రామాల పింఛన్‌దారులకు వారి వారి గ్రామాలలోనే పించన్ డబ్బులను అందించాలని పోస్టల్ అధికారులకు సూచించారు. ఈమె వెంట బీజేపీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సతీష్‌గౌడ్, పోతన్న, తదితరులు ఉన్నారు.

'పీఆర్‌టీయూ ముందంజ'

కుంటాల, జనవరి 3: ఉపాధ్యాయుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు చేసే పోరాటంలో పీఆర్‌టీయూ ముందుండి పోరాడుతుందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రం కుంటాల స్థానిక ఎమ్మార్వీ కార్యాలయం ఆవరణలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎన్.లస్మన్న, కార్యదర్శి సిద్దిరాం, ఎంఈవో మోహన్ రావ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

» ఉపాధిహామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పీడీ



ఉపాధిహామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీడీ వెంకటేశ్వర్లు

ముథోల్, జనవరి 3 : పనులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఉపాధిహామీ సిబ్బందిపై పీడీ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం ముథోల్‌లోని జాతీయ ఉపాధిహామీ కార్యాలయంలో ఉపాధిహామీ టీఏలు, ఎఫ్ఏలకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పనుల్లో జిల్లాలోనే ముథోల్ మండలం వెనుకబడి ఉందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచైనా మార్పు రావాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు వివరాలను ఎంపీడీవో నూర్‌మహ్మద్‌కు, ఏపీవో సదానందచారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ హరినాథ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

ఇంటర్వ్యూ

అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు



భరత్‌సుమన్, ఎస్సై లోకేశ్వరం

ఆంధ్రజ్యోతి : అక్రమ ఇసుక రవాణా నిరోధించడానికి మీరు తీసుకుంటున్న చర్యలేంటీ?

అధికారి : మండలంలోని సుద్దవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నాం. అనుమతులు తీసుకుని ఇసుక రవాణా చేయాలి. లేకుంటే పట్టుబడిన వాహనాలను సీజ్ చేస్తాం. లేకుంటే తహసీల్దార్‌కు అప్పగించి జరిమానాలు విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : రోడ్డు ప్రమాదాల నివారణకు మీరు తీసుకుంటున్న చర్య లేఏమిటి!?

అధికారి: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు సాయంత్రం వాహనాల తనిఖీలను చేపడుతున్నాం. వాహనదారులు అతివేగం, పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తే జరిమానాలు విధిస్తున్నాం. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తున్నాం. వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు తప్పసరిగా కలిగి ఉండాలి.

- లోకేశ్వరం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 7, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

▸▸ మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి రవికాంత్‌రావు

మంచిర్యాల రూరల్, జనవరి3: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో పథకాలు తేవాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి రవికాంత్‌రావు సూచించారు. బుధవారం హాజీపూర్ మండలంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో శిశుమందిరాల విబాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీల సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర పాఠశాలల్లో చదువు, ఆటలు, నైతిక విలువలు నేర్పుతారన్నారు. విద్యార్థులు ఖేల్‌కూద్ పోటీల్లో పాల్గొనడం అదృష్టంగా భావించాలన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఓడిన వారు మళ్లీ ప్రయత్నించి గెలుపొందాలన్నారు. అనంతరం జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస పాఠశాల అధ్యక్షుడు వినయ్ ప్రకాష్ రాజు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, రామగుండం వెహికిల్ ఇన్‌స్పెక్టర్ పుస్కూరి రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న పాల్గొన్నారు.

శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం చొక్కారాంనగర్‌లో విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న, సిరిసిల్లలకు చెందిన శిశు మందిరాలకు సంబంధించిన 500 మంది విద్యార్థులు ఈ ఖేల్‌కూద్ పోటీల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, జావెల్లింగ్‌త్రో, కోకో, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. వంద మీటర్ల పరుగుపందెంలో టీ పూర్ణచందర్, 200 మీటర్ల పరుగుపందెంలో ఎం.వేణు, షాట్‌పుట్‌లో జ్ఞానేశ్వర్, డిస్క్‌త్రోలో జ్ఞానేశ్వర్, లాంగ్‌జంప్‌లో ఎస్ శ్రీకాంత్, హైజంప్‌లో పూర్ణచందర్, ఖోఖోలో రాంపూర్ ఆవాస విద్యాలయం ప్రథమ బహుమతులను గెలుచుకున్నారు.



మాట్లాడుతున్న డీఈవో రవికాంత్‌రావు



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

రాష్ట్ర స్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు స్పృంజిత్‌రెడ్డి ఎంపిక

▸▸ రాష్ట్ర అండర్ - 14 క్రికెట్ జట్టుకు డీసీసీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తనయుడు

▸▸ కేరళ రాష్ట్రంలో ఈ నెల 7 నుంచి జరిగే పోటీలకు స్పృంజిత్‌రెడ్డి ప్రాతినిధ్యం

ఆంధ్రజ్యోతి, నిర్మల్, జనవరి3: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి తనయుడు స్పృంజిత్ రెడ్డి రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. 11 యేళ్ల వయసున్న స్పృంజిత్‌రెడ్డి ఈనెల 7 నుంచి 21 వరకు కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇప్పటికే పలు మ్యాచ్‌ల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన స్పృంజిత్‌రెడ్డి ఆల్‌రౌండర్‌గా రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. గత 9 మ్యాచ్‌ల్లో అతడు నాలుగు సార్లు ఐదు వికెట్లు, మూడుసార్లు నాలుగు వికెట్లను మొత్తం 33 వికెట్లు సాధించి అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా ప్రతిభను చాటుకున్నాడు. ఈ ప్రతిభ ఆధారంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్పృంజిత్‌రెడ్డిని అండర్-14 రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసింది. ఈ నెల 5న ఆయన కేరళకు జట్టు సభ్యులతో కలిసి వెళ్లనున్నారు. కాగా స్పృంజిత్‌రెడ్డి రాష్ట్ర జట్టులో స్థానం సాధించడం పట్ల పలువురు జిల్లా క్రికెట్ అభిమానులు అభినందనలు తెలిపారు.



డీసీసీ అధ్యక్షుడి తనయుడు స్పృంజిత్ రెడ్డి

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

మంచిర్యాల అర్బన్, జనవరి3: ఎస్సీ వర్గీకరణ, డప్పు, చెప్పు వృత్తుల వారికి రూ.2 వేల పెన్షన్ ఇవ్వాలని మంచిర్యాల జిల్లా సంయుక్త పాలనాధికారి వై.సురేందర్‌రావుకు బుధవారం ఎంఆర్‌పీఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ వర్గీకరణపై ఎంఆర్‌పీఎస్ పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చొరవ తీసుకొని చట్టబద్ధత కల్పించాలని కోరారు. సంయుక్త పాలనాధికారికి వినతిపత్రాన్ని అందజేసిన వారిలో కాశి సతీష్‌కుమార్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు , తదితరులు ఉన్నారు.

గూడెం సత్యదేవుని ఆలయ హుండీ లెక్కింపు

▸▸ రూ. 2లక్షల 45వేల 875 ఆదాయం

దండేపల్లి జనవరి3: దండేపల్లి మండలం గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయానికి పుష్యపౌర్ణమి సందర్భంగా రూ.2లక్షల 45వేల 875 ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వహణాధికారి టి.నారాయణ, ఆలయ చైర్మన్ గోవర్ధన వెంకటస్వామిలు వెల్లడించారు. గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ప్రధాన ఆలయంలో బుధవారం దేవదాయ, ధర్మదాయశాఖ నిర్మల్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్‌గౌడ్, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు చైర్మన్ గోవర్ధన వెంకటస్వామి ఆధ్వర్యంలో పుష్య పౌర్ణమి హుండీని లెక్కించారు. భక్తులు స్వామివారికి కానుకగా వేసిన ఆదాయం రూ.1,32,016 రాగా రశీదులు, వ్రతాలు, ఇతరుల ద్వారా రూ.1,13,859 ఆదాయం వచ్చింది. గత ఏడాది పౌర్ణమి జాతరకు దేవాలయానికి రూ.లక్షా 61 వేల 312 ఆదాయం సమకూరింది. గత ఏడాది కంటే ఈసారి రూ.84,563 ఆదాయం ఎక్కువగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొండు సత్తయ్య, ఆకుల తిరుపతి, కనగంటి తిరుపతి, సాయిని సుధాకర్, మారశెట్టి సత్తవ్వ, ఆలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రమణారావు, సత్యనారాయణ, అంజన్న, శ్రీసత్యనారాయణస్వామి సేవాసమితి నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

పులుల గణనపై అవగాహన



అటవీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌డీఓ రాజారాం

కోటపల్లి, జనవరి3: ఈ నెల 22 నుంచి 28 వరకు అటవీ ప్రాంతంలో నిర్వహించే పులుల గణనపై అటవీ శాఖ సిబ్బందికి బుధవారం కోటపల్లి రేంజ్ కార్యాలయంలో చెన్నూర్ డివిజనల్ అటవీ అభివృద్ధి అధికారి రాజారాం అవగాహన కల్పించారు. ప్రతి బీట్ అధికారికి ఇద్దరు వలంటీర్లను నియమించి బృందాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి నిత్యం ఉదయం 6గంటల నుంచి ఐదు కిలో మీటర్ల మేర లైన్ వెంట తనిఖీలు చేపట్టడం, మాంసహార జంతువుల మల, మూత్ర విసర్జనలు, వెంట్రుకలు, అడుగులు తదితర అంశాలను గుర్తుపట్టే విధానంపై సిబ్బందికి వివరించారు. అలాగే అటవీ ప్రాంత ఎంత ఉంది, మైదాన ప్రాంతం ఎంత ఉందో, వృక్ష, గడ్డి జాతుల వివరాలు, పులుల జాడలు, పులి పిల్లలు ఉంటే వాటి వివరాలను సేకరించాలని ఎఫ్‌డీఓ రాజరాం సూచించారు. ఈ సమావేశంలో కోటపల్లి, నీల్వాయిల అటవీ శాఖ రేంజర్ రవి, అరవింద్, డిప్యూటీ రేంజర్ రేష్మ, బీట్ అధికారులు నాగరాజు చారి, స్వప్నలతోపాటు రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

'కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి'

మంచిర్యాల అర్బన్, జనవరి3: కీటక జనిత వ్యాధులను నియంత్రించాలని మంచిర్యాల జిల్లా మలేరియా అధికారి విజయపూర్ణిమ సూచించారు. జిల్లా ఉప వైద్యాధికారి కార్యాలయంలో బుధవారం సూపర్‌వైజర్లు, ల్యాబ్‌టెక్నిషియన్లు, హెల్త్ అసిస్టెంట్లతో కీటక జనిత వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయి నుంచి పంపిన రక్త పూతలను సకాలంలో పరీక్షించి ఫలితాలను వెల్లడించాలని ల్యాబ్ టెక్నీషియన్‌లకు సూచించారు. ఉప వైద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ నిర్ధారించబడితే ఆ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు అల్లాడి శ్రీనివాస్, తొగరి ప్రభాకర్, నాందేవ్, పుట్ట సత్తయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అవీ ఇవీ..

పుణె ఘటనను నిరసిస్తూ ..

తానూర్ బంద్



నిరసన ప్రదర్శనలు చేస్తున్న బౌద్ధ మహాసభ ప్రతినిధులు

భైంసా, జనవరి 3: మహారాష్ట్రలోని పుణెలో సోమవారం చారిత్రాత్మక భీమ్-కోరెగావ్ యుద్ధ ద్విశతాబ్ది ఉత్సవాల సందర్భంగా దళితులపై చోటు చేసుకున్న దాడుల ఘటనలను నిరసిస్తూ నిర్మల్ జిల్లాలోని తానూర్ మండల కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ఉదయం వేళలో ఆయా ప్రాంతాలకు చెందిన భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు తానూర్ మండల కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. దాడులను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అక్కడి నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారికి వినతిపత్రం అందచేశారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసి వేయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో తరగతులను బహిష్కరింప చేశారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ పవార్, ప్రతినిధులు అంబాదాస్ పవార్, సాయినాథ్ బద్రే, భుజంగ్‌రావ్, రమేష్ తదితరులు మాట్లాడుతూ పుణెలో దళితులపై దాడులకు పాల్పడ్డ వారందరిని కఠినంగా శిక్షించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో మారు ఎక్కడా కూడా దళితులపై దాడులు జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



అధికారికి వినతిపత్రం అందచేస్తున్న భారతీయ బౌద్ధ సభ ప్రతినిధులు

అర్హులైన దళితులకు

భూమి అందించాలి

▸▸ శిక్షణ కలెక్టర్

జైనథ్, జనవరి 3: జిల్లాలో భూమి లేని అర్హులైన దళితులకు భూమి అందించాలని శిక్షణ కలెక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని మాకోడ గ్రామంలో దళితులకు అందించనున్న 47 ఎకరాల భూమిని ఆమె పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మండల తహసీల్దార్ బొల్లం ప్రభాకర్, సర్పంచ్ స్వామి రెడ్డిలతో పాటు రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హైటెక్ ఎలక్షన్!

▸▸ గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రత్యేక పోర్టల్ ▸▸ ఆన్‌లైన్‌లోనే సభ్యుల నామినేషన్ నమోదుకు అవకాశం ▸▸ పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాటు



మావల గ్రామ పంచాయతీ కార్యాలయం

ఆదిలాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 2018లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలను గడువులోగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందస్తు కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే గత అక్టోబర్ 24, 25 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ వి. నాగిరెడ్డి పర్యటించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంచాయతీలు, వార్డులు, అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బడ్జెట్, సమస్యాత్మకమైన పంచాయతీలు, సిబ్బందిపై ఉమ్మడి జిల్లా అధికారులతో ఎన్నికల సంఘం కమిషనర్ సమీక్షించారు. మొత్తానికి గడువులోగా ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉత్సాహంగా కనిపిస్తోంది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ప్రభుత్వం 2018 ఏప్రిల్ లేదా మే నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. అయితే మునుపెన్నడు లేని విధంగా ఈ సారి పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా TSE.WEB-PO RTALను రూపొందించింది. ఓటరు జాబితాను మొదలుకొని సభ్యుల గెలుపోటముల వరకు సమాచారాన్ని ఈ ప్రత్యేక పోర్టల్‌లో ఉంచనున్నారు. దీని ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వివరాలను ప్రజలు ఎక్కడి నుంచైనా తెలుసుకునే అవకాశం ఉంటుంది. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు హైటెక్ తరహాలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారులకు దీనిపై శిక్షణను పూర్తి చేసింది. త్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోలకు ప్రత్యేక వెబ్ పోర్టల్‌పై శిక్షణను నిర్వహించనున్నారు.

ఆన్‌లైన్‌లోనే నామినేషన్..

మరో నాలుగైదు మాసాల్లో నిర్వహించే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సభ్యులు తమ నామినేషన్లను ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించనుంది. నామినేషన్ పత్రాలు కూడా ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంచనున్నారు. సభ్యులు ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని నేరుగా పంచాయతీ ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. ఈ విధానంతో నిరక్షరాస్యులైన సభ్యులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే గుర్తుల కేటాయింపులో కూడా అధికారులకు ఇక్కట్లు దూరమవుతాయి. గతంలో నామినేషన్ పత్రాలు అసంపూర్తిగా ఉండడంతో కొన్ని సందర్భాల్లో అధికారులు తిరస్కరించిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఎన్నికల సంఘం సూచించిన విధంగా నామినేషన్‌ను నమోదు చేసిన అనంతరం సంబంధిత పత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని ఇద్దరు సాక్ష్యులతో పాటు పోటీ చేసే సభ్యుడు సంతకం చేసి నామినేషన్ సమర్పిస్తే సరిపోతుంది. చేతి రాతతో నామినేషన్‌ను పూర్తి చేయాల్సిన అవసరం లేక పోవడంతో పొరపాట్లు జరిగే అస్కారం ఉండదు.


ప్రక్రియంతా ఆన్‌లైన్‌లోనే..

ఇక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ అంతా ఆన్‌లైన్ ద్వారానే చేపట్టనున్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల వివరాలు, వారి విధుల కేటాయింపు, వార్డుల విభజన, ఓటర్ల జాబితా, ఏ వ్యక్తి ఏపోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్నది తెలిసిపోనుంది. ఏ గ్రామంలో ఎన్ని పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయో, వార్డులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చు. ఎన్నికల చట్టాలు, నియమ నిబంధనలు ప్రత్యేక వెబ్ పోర్టల్‌లో ఉంచనున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఏ ఫిర్యాదు చేయాలన్న పోర్టల్‌లో నమోదు చేస్తే నేరుగా ఎన్నికల సంఘం పరిశీలించి చర్యలకు ఆదేశించనుంది. ఎలక్షన్‌కు ముందు ఓటర్ల ఫోటోలతో కూడిన పోలింగ్ చిట్టీలను ప్రభుత్వ సిబ్బందే అందజేస్తారు. అలాగే ఏ పంచాయతీలో ఎన్ని నామినేషన్లు వేశారో ఎప్పటి కప్పుడు తెలిసిపోతుంది. మొత్తానికి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది.

ఉమ్మడి జిల్లా పంచాయతీల వివరాలు..

పంచాయతీల సంఖ్య	- 866
2018లో ఎన్నికలు జరిగే పంచాయతీల సంఖ్య	- 865
గ్రామీణ జనాభా	- 22లక్షల 35వేల 71
ఎస్టీ జనాభా	- 4 లక్షల 83వేల 255
ఎస్సీ జనాభా	- 4 లక్షల 16వేల 696
ఇతరులు	- 13 లక్షల 35వేల 120
వార్డుల సంఖ్య	- 8732
బ్యాలెట్ బాక్సులు	- 1693
పోలింగ్ స్టేషన్	- 8839

అధికారులకు ప్రత్యేక శిక్షణ..



గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. దీనిపై జిల్లా ఎంపీడీవోలకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక శిక్షణను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

- జితేందర్‌రెడ్డి,
జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

అక్రమ దందాలకు అడ్డా!

▸▸ అడుగడుగునా రాజకీయ అండ ▸▸ మాఫియాను మరిపిస్తున్న ఇసుక దందా ▸▸ నిద్రావస్థలో సంబంధిత శాఖలు

నిర్మల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : అడుగడుగునా రాజకీయ అండదండలతో అక్రమ దందాలకు నిర్మల్ అడ్డాగా మారుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెర వెనక నేతల ప్రమేయం ఉండడంతోనే ఈ అక్రమాల వ్యవహారాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయంటున్నారు. కళ్ల ముందే నిర్భయంగా ఈ తంతు సాగుతున్నప్పటికీ దీనికి అడ్డుకట్ట వేయాల్సిన సదరు యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుండడం అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ దందాల కారణంగా సర్కారుకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుండగా, ఓ వైపు ప్రజల ఆరోగ్యానికి మరో వైపు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందంటున్నారు. ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో గత కొంతకాలం నుంచి అక్రమ ఇసుక దందా మాఫియా కార్యకలాపాలను మరిపిస్తుందంటున్నారు. గోదావరి నదినే కాకుండా ఆనదికి సంబంధించిన కాలువలు, వాగులు, చెరువులను ఈ ఇసుకాసురులు యంత్రాలతో పిండేస్తున్నారు. ప్రతిరోజు వందల ట్రాక్టర్‌లతో ఇసుకను తరలిస్తూ కాసుల పంట పండించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలకు ముప్పు వాటిల్లుతున్నట్లు ఫిర్యాదులున్నప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారంటున్నారు. అలాగే నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు నిర్భయంగా కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో ఈ మద్యం బెల్ట్ షాపులు బార్లను తలదన్నె రీతిలో నడుస్తున్నాయంటున్నారు. ఇసుక, బెల్ట్ షాపుల నిర్వహణ రాజకీయ అండతో సాగుతున్నది బహిరంగ రహస్యమంటున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడి అడవులు సైతం అక్రమార్కులకు వరంగా మారుతున్నాయి. ఖానాపూర్, కడెం, మామడ, పెంబి, సారంగాపూర్‌తో పాటు జిల్లాకు అనుకొని ఉన్న బోథ్, నేరడిగొండల మండలాలకు చెందిన అడవులను క్రమంగా నరికివేస్తూ కలప అక్రమ రవాణా సాగిస్తున్నారు. సంవత్సరాల తరబడి చెట్ల నరికివేత, కలప రవాణా సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ మాత్రం చేతులెత్తేసిన రీతిలో ప్రవర్తించడం పట్ల సర్వత్రా విమర్శలు రేకెత్తిస్తున్నాయంటున్నారు. ఇందుకు తోడుగా జిల్లాలో కోట్లాది రూపాయలతో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. పనుల్లో నాణ్యత లేకపోవడం, అంచనాలు తలకిందులవ్వడం షరా మామూలుగా మారిందంటున్నారు. దీనంతటికి రాజకీయ ప్రమేయం విస్తరించటడం ప్రధాన కారణమన్న ఆరోపణలున్నాయి. సర్కారు ఆస్తులు కాపాడి తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సంబంధిత అధికార వ్యవహార శైలిపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయంటున్నారు.

మాఫియాను మరిపిస్తున్న ఇసుక దందా..

నిర్మల్ జిల్లాలో మాఫియా తరహాలో ఇసుక దందా సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. నిర్మల్, భైంసా, ఖానాపూర్ ప్రాంతాల్లోని ప్రధాన వాగులు, కాలువల్లో లభిస్తున్న ఇసుకనే కాకుండా పొరుగు జిల్లా, రాష్ట్రాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. వాగులు, కాలువలను ఆనుకొని ఉన్న గ్రామలకు చెందిన వీడీసీలు వీటికి అనధికార టెండర్లను నిర్వహిస్తూ ఇసుక తవ్వకాలకు అనుమతులిస్తూ సమాంతర వ్యవస్థను నడుపుతున్నాయంటున్నారు. జిల్లా అంతటా ఇసుక డంప్‌లు కుప్పలు తెప్పలుగా బహిరంగంగానే కనిపిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే ఇసుక అక్రమ దందా హద్దులు మి రుతుందంటున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు సాగిస్తుండడంతో భూగర్భ జలాల మట్టం క్రమంగా అడుగంటిపోతుంది. ఇతర కారణాలకు తోడుగా ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భ జలమట్టం గతం కన్నా మూడున్నర మీటర్ల లోతులోకి పడిపోవడం గమనార్హం. ప్రస్తుతం జిల్లా అంతటా కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా లక్షల రూపాయల్లో సాగుతున్నట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ భారీ తంతు వెనక రాజకీయ నేతల అండదండలున్నాయన్నది బహిరంగ రహస్యమే. పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఇసుక తవ్వకాలు, తరలింపును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే అక్కడ వెంటనే రాజకీయ ఒత్తిడుల ప్రభావం చూపుతాయంటున్నారు.

ఊరూరా బెల్ట్ షాపులు..

సర్కారు ఆదాయానికి, ప్రజల ప్రాణాలకు శాపంగా మారుతున్న మద్యం బెల్ట్ షాపులు ఊరూరా కొనసాగుతున్నాయంటున్నారు. ఈ బెల్ట్ షాపులు లైసెన్సు మద్యం దుకాణాల మధ్య మాదిరిగానే కాకుండా మినీ బార్‌ను తలపించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. కొంత మంది మద్యం వ్యాపారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. అయితే స్థానిక వీడీసీలు ఈ బెల్ట్ షాపుల కోసం అనధికార వేలం పాటలు నిర్వహిస్తూ అనుమతులిస్తుండడం గమనార్హం. అయితే ఈ అక్రమ తంతు వ్యవహారం సంబంధిత అధికారులకు తెలిసిన వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు పరోక్షంగా బెల్ట్ షాపులను ప్రోత్సాహిస్తున్నారంటున్నారు. అమ్మకాల టార్గెట్‌ను చెదించేందుకు కూడా వీరు బెల్ట్ షాపులకు సహకరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ బెల్ట్ షాపుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత మద్యానికి బానిసలుగా మారి తమ ఆరోగ్యాలను గుల్ల చేసుకుంటున్నారంటున్నారు.

విస్తరిస్తున్న చెట్ల నరికి వేత, కలప రవాణా..

నిర్మల్ జిల్లాలో సరియైన నిఘా, గస్తీ, తనిఖీలు లేకపోవడంతో అడవుల నరికి వేత ఇష్టారాజ్యంగా సాగుతుందన్న ఆరోపణలున్నాయి. క్రమ క్రమంగా అడవుల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుందంటున్నారు. చెట్లను నరికివేస్తూ ఆ కలపను నిర్భయంగా సరిహద్దులు దాటిస్తున్నారని ఫిర్యాదులున్నాయి. న్నారు. కొంతమంది అటవీ సిబ్బంది అండలతోనే ఈ కలప రాకెట్ సాగుతున్నట్లు ఫిర్యాదులున్నాయి.

అభివృద్ధి పనుల్లోనూ అక్రమాలు..

ప్రభుత్వం కోట్దాది రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పథకాల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు న్నాయి. అధికార పార్టీ నాయకులు, కాంట్రాక్టర్ల రూపంలో అవతరామెత్తి నాణ్యతకు తిలోదకాలిస్తూ, అధికారులపై ఒత్తిడిలు తెస్తూ ఈ అక్రమాలకు సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

అవీ ఇవీ..

నేడు దస్తూరాబాద్‌లో 4కె రన్

- హాజరు కానున్న సినీ హీరో ప్రిన్స్, ఎవరెస్ట్ అధిరోహించిన మాలవత్ పూర్ణ
- దస్తూరాబాద్‌లో

గ్రంథాలయం ప్రారంభోత్సవం

దస్తూరాబాద్, జనవరి 3 : మండల కేంద్రంలో నేడు గ్రామీణ సపోర్టు పౌండేషన్ దస్తూరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 4కెరన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామీణ సపోర్టు పౌండేషన్ ఛైర్మన్ నరేష్, ఎస్‌ఐ నాగపురి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్ని గ్రామాల యువతను ప్రోత్సహిస్తూ అందరిలో ఒక నూతన ఉత్తేజం తేవడం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గ్రంథాలయాన్ని దస్తూరాబాద్‌లో ఏర్పాటు చేయడం, గొండుగూడకు రోడ్డు సౌకర్యం కల్పించడం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరో ప్రిన్స్ , చిన్న వయస్సులో ఎవరెస్ట్ శిఖరాన్ని అదిరోహించిన పూర్ణ కమారి మాలావత్ పూర్ణలు రానున్నారని తెలిపారు. అలాగే వీరితో పాటు కలెక్టర్, జెసీ, ఆర్డీవో, గ్రంథాలయ చైర్మన్‌లు రానున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 7గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

హరిహరక్షేత్రం హుండీ ఆదాయం రూ.1.37లక్షలు

నిర్మల్‌కల్చరల్ , జనవరి 3 : హరిహర క్షేత్రంలో బుధవారం హుండిని లెక్కించారు. రూ. 1,37,812 ఆదాయం వచ్చింది. గురుస్వామి చిన్నయ్య , పురుషోత్తం , రాకేష్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

సమావేశమైన బాసర ఆలయ పాలకవర్గం

బాసర జనవరి3 : బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసిన పాలకవర్గం బుధవారం తొలిసారిగా సమావేశమైంది. దేవస్థానికి డాల్‌మెట్రిఆల్ భవనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాలకవర్గ చాంబర్‌లో సభ్యులు సమావేశమై దాదాపు రెండు గంటల పాటు చర్చించి పలు తీర్మానాలు చేశారు. వసంత పంచమి ఉత్సవాలు ఏర్పాట్ల గురించి సమావేశంలో సభ్యులు చర్చించినట్లు తెలిసింది. సమావేశానికి మీడియాను అనుమతించలేదు.

'స్త్రీ విద్యకు స్ఫూర్తి సావిత్రీబాయి'

భైంసారూరల్,జనవరి 3 : మహిళా లోకాన్ని చైతన్యపర్చి స్త్రీ విద్యకు పునాది వేసిన సావిత్రీబాయి పూలే మహిళలకు స్ఫూర్తి అని వక్తలు కొనియాడారు. సావిత్రీబాయి పూలే 187వ జయంతిని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎగ్గాం గ్రామంలో గోపాల్‌రావ్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో అధ్యాపకులు, వలంటీర్లు సావిత్రీబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. మహాగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సావిత్రీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు చిన్నన్న, నవీణ సంజీవ్‌రెడ్డి, రామారావ్, ఉపాధ్యాయులు సూర్యకాంత్, కడారి దశరథ్, అద్యాపకులు రఘునాథ్, శివనాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక వికాసం పెంపొందించుకోవాలి

- జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల తనిఖీలో రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు



కేజీబీవీలో విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర పరిశీలన బృందం



కిర్గుల్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేస్తున్న రాష్ట్ర అధికారుల బృందం

నిర్మల్‌కల్చరల్ , జనవరి 3 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాసంచాలకులు, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యాసన అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు చదవడం, రాయడం, గణిత చతుర్విద ప్రక్రియలు చేయడం, పాఠశాలలో అమలవుతున్న నిరంతరం సమగ్ర మూల్యంకనం, వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రుల సూచనలు, సలహాలు మార్గ నిర్దేశనం చేయడానికి రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు పవన్ కుమార్, నోడల్ అధికారి పరమేశ్వర్ పరిశీలించారు. పరీక్షలు నిర్వహించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి వివేకానందుని అడుగు జాడల్లో నడుచుకోవాలన్నారు. విద్యార్థుల స్కూల్ బ్యాగు ఐదు కిలోలు ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోడేపు రాజేశ్వర్, కెజీబీవీ ప్రత్యేకాధికారి ప్రవీణ ఉన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్,జనవరి 3 : మండలంలోని కసూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు పరమేశ్వర్ , పవన్ కుమార్‌లు బుధవారం తనిఖీ చేశారు. త్రీఆర్స్, విద్యార్థుల ప్రగతి, పిల్లల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. హాజరు పట్టికలు, విద్యాలయం రికార్డులను తనిఖీ చేశారు. వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యాలయం ప్రత్యేకాధికారి ఆపర్ణ విద్యాలయానికి సంబంధించిన వివరాలను రాష్ట్ర పరిశీలన బృందానికి వివరించారు.

బాసరలో..

బాసర, జనవరి 3 : బాసర మండలంలో ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర పరిశీలక బృందం తనీఖీ చేసింది. మండల కేంద్రంలోని హైస్కూల్‌తో పాటు కిర్గుల్(బి) ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. పరిశీలిక బృందంలోని సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ప్రభుత్వ కార్యక్రమాలు విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుగు, ఆంగ్ల, గణిత శాస్త్రాల్లో ప్రశ్నలతో పరశీలించారు. విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి వెంట బాసర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏపీ ఆచార్య, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు కె.గంగాధర్, తదితరులున్నారు.

ఎన్‌ఆర్‌ఐ పాలసీని తక్షణమే ప్రకటించాలి

- గల్ఫ్ అవగాహన వేదిక ఆధ్వర్యంలో చలో నిర్మల్ బైక్ ర్యాలీ
- గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షుడు దొనికెని కృష్ణ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఖానాపూర్ , జనవరి 3 : తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌ఆర్‌ఐ పాలసీని ప్రభుత్వం తక్షణం ప్రకటించాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షుడు దొనికెని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పలు ప్రధాన వీధుల్లో గల్ఫ్ అవగాహన వేదిక ఆధ్వర్యంలో చలో నిర్మల్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఐ పాలసీ అందుబాటులోకి వస్తే గల్ఫ్ కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. నకిలీ ఏజెంట్ల మోసాలతో పాటు తెలంగాణ నుంచి విదేశాలకు వెళ్లే కార్మికులకు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని అన్నారు. విదేశాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 15 లక్షల నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌ఆర్‌ఐ పాలసీ సాధన కోసం అవగాహన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ వ్యా ప్తంగా జిల్లా కేంద్రాల్లో ఎన్‌ఆర్‌ఐ పాలసీ సాధన దీక్షను విడతల వారీగా చేస్తామన్నారు. ఈ దీక్షను నిర్మల్ నుంచే ప్రారంభించారన్నారు. గురువారం నిర్మల్‌లో నిర్వహించే ఎన్‌ఆర్‌ఐ పాలసీ సాధన దీక్షను గల్ఫ్ కార్మికుల కుటుంబాలు, గల్ఫ్ కార్మికులు అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు ఆకుల శ్రీనివాస్, అంకం రాజేందర్, దయానంద్, చిన్నయ్య, పుప్పాల గజేందర్, రాజారెడ్డి, కొక్కుల ప్రదీప్, శివ కుమార్, నర్సయ్య, పరిమి సురేష్, రాజ గంగన్న, ఓం ప్రకాష్, నహీంఖాన్, రాజేందర్, చరణ్ కుమార్, పలువురు గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పారిశ్రామిక వేత్త



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న మురళీధర్ రెడ్డి

నిర్మల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామిక వేత్త, నిర్మల్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు అల్లోల మురళీధర్ రెడ్డి బుధవారం కలెక్టర్ ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగారెడ్డి తదితరులు కలెక్టర్‌ను కలిశారు.

దిలావర్‌పూర్‌లో దఫ్ని సినిమా చిత్రీకరణ



దిలావర్‌పూర్‌లో షూటింగ్ చేస్తున్న దృశ్యం



దిలావర్‌పూర్ , జనవరి 3 : సాయిసుధ ప్రొడక్షన్ సమర్పణలో భాస్కర్ నిర్మిస్తున్న దఫ్ని సినిమా చిత్రీకరణ బుధవారం దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగి ంది. హీరో నవీనత్, హీరోయిన్ తరుణికలపై కళాశాలలో చదువుకునే దృశ్యాలను చిత్రీకరించారు. సమీప పంట పొలాల్లో హీరో హీరోయిన్లు సందడీ చేసే సన్నివేశాలను చిత్రీకరించారు. కళాశాలలో సినిమా షూటింగ్ జరుగుతున్న సమాచారంతో చూసేందు కు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రేమ నేపథ్యంలో ఉన్న ఈ దఫ్ని సినిమాను జాన్‌జిక్కి దర్శకత్వం వహిస్తున్నారు. మరో రెండు రోజుల పాటు దిలావర్‌పూర్ పరిసరాల్లో సినిమా షూటింగ్ జరుగుతుందని సినిమా టీం సభ్యులు రాజు తెలిపారు.

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला



రంగులు వేయండి



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంపాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. లైబిరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాచ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్‌ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

